కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 10, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ముఖ్యమంత్రితో ముఖాముఖికి మర్లపాడు విద్యార్థిని జయశ్రీ

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిభా పురస్కారాలతో సన్మానించడానికి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు విద్యార్థిని కుమారి వడ్డెరపు జయశ్రీ కి ఆహ్వానం అందింది. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఈ నెల 8వ తారీఖు న పరిచయ కార్యక్రమం కెరీర్ వ్యక్తిత్వ వికాసం లపై తరగతులు 9 న హైదరాబాదులోని ప్రముఖ పరిపాలన పర్యాటక ప్రాంతాలు జాతీయ పోలీస్ అకాడమీ అసెంబ్లీ సచివాలయం ట్యాంక్ బండ్, మిగతా 2లో..

# ముగిసిన ఎన్నికల కోడ్

- పరుగులు తీయనున్న పాలన
- పెద్ద ఎత్తున అధికారుల బదిలీలు
- సంక్షేమం -అభివృద్ధి జోడెడ్లుగా సాగాలని సర్కారు నిర్ణయం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెను వెంటనే ఆరుగారంటీల అమలుపై దృష్టి పెట్టింది. ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచుతూ అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకునే వారికి జీరో బిల్లు మంజూరును మిగతా 2లో..



## ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న మిగతా 2లో..

### 12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన

## మంత్రుల సమీక్షలు... క్షేత్ర పర్యటనలు...

4 లో





## ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుం దని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు మిగతా 2లో..



# ముగిసిన ఎన్నికల కోడ్

(మొదటిపేజీ తరువాయి..)

అమల్లోకి తెచ్చారు. హామీ ఇవ్వక పోయినప్పటికీ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల బకాయిలను మంజూరు చేశారు. 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకసారి గా పాలనకు బ్రేక్ పడింది. పాలనలో కొంత స్తబ్దత ఏర్పడింది. కోడ్ ముగిసిన వెంటనే ఈ నెల 9 నుంచి పాలనను పరుగులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రణాళికలు రూపొందించారు. వరుస సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలకు రంగం సిద్ధం చేశారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అధికారులు, ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. మూడేళ్లకు పైగా ఒకే చోట పాతుకుపోయిన అధికారులందరినీ కదిలించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 9న ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు కార్యాచరణ ప్రారంభమైంది, ఈనెల చివరకు ఈ ప్రక్రియ ముగియనుంది. సంక్షేమం-అభివృద్ధి జోడేడ్ల తరహాలో రాష్ట్రంలో పాలన ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్ణయించినట్లు తెలిసింది.

**మధిరలో ప్రారంభమైన డిప్యూటీ సీఎం వరుస సమీక్షలు**



గత ప్రభుత్వాల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధిరలో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమీక్ష సమావేశం ప్రారంభించారు.

**12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు, క్షేత్ర పర్యటనలు**

నీళ్లు, నియామకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్ కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని జూన్ -3 ద్వారా మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలకు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్ కు సాగునీటిని మళ్లించేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఎన్నికల కోడ్ కు ముందే 75 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనుల పైన సమీక్ష నిర్వహించనున్నారు. ఖమ్మంలో సమీక్ష చేపట్టిన మరుసటిరోజే ఈనెల 13న సాగునీటి ప్రాజెక్టుల పనులు, వాటి ప్రగతిని తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సంయుక్తంగా క్షేత్ర పర్యటన చేపట్టనున్నట్టు తెలిసింది. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం, కల్లూరు మీదుగా మధిర, సత్తుపల్లి నియోజకవర్గం నాగార్జునసాగర్ ప్రాజెక్టు జూన్- 3 ద్వారా కృష్ణా జలాలను అందించడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిసింది.

# ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష



(మొదటిపేజీ తరువాయి..)

పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్



హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్‌ను అందించారు.

# ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

(మొదటిపేజీ తరువాయి..)

దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ ... పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ లభిస్తోంది అని తెలిపారు. ఇతర దేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి, భరత నాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్య ం పొంది జాతీయ, అంతర్ జాతీయ, రాష్ట్ర స్థాయి లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు, మాస్టార్ ఎస్. మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినం దనీయం అని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగి ంచాలని మాధవరావుకు సూచించారు. . పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరత నాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో ముఖాముఖికి మర్లపాడు విద్యార్థిని జయశ్రీ

(మొదటిపేజీ తరువాయి..)

హైటెక్ సిటీ వంటివి చూపించడం 10వ తారీఖు హరిహర కళాభవన్లో విద్యా దాతలు, ప్రభుత్వ పాఠశాలల్లో బలోపేతానికి కృషి చేసిన వారిని అభినందించడం జరుగును. మధ్యాహ్నం రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం ముఖాముఖి, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఏర్పాటు చేశారు. దీనిలో హాజరయ్యేందుకు వందేమాతరం ఫౌండేషన్ మరియు జిల్లా విద్యాశాఖ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందిన మీదట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు (సిద్ధినేనిగూడెం) నుంచి వడ్డేరపు జయశ్రీ,నాన్న నాగార్జున ప్రధానోపాధ్యాయులు శ్రీ భీమరాజు హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల బలుపేతానికి ప్రతిభగల విద్యార్థులను అభినందించడానికి వారికి భవిష్యత్తుపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది వందేమాతరం ఫౌండేషన్ పలువురు అభినందిస్తున్నారు.

# మధిర అభివృద్ధిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాఖల వారీగా సమీక్షలు

- **మధిర పట్టణంలో డ్రైనేజీ నిర్మాణానికి 128 కోట్ల రూ. కేటాయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మదిర నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కొరకు సమీక్ష చేయటానికి శనివారం మధిర చేరుకొని పార్టీ నాయకులతో సమావేశమై నియోజకవర్గంలో సమస్యలపై చర్చించారు. మాటలకే పరిమితం కాకుండా హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధిరలో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమీక్ష సమావేశం ప్రారంభించారు. ఆ శాఖలో ఉన్న పనితీరును పరిశీలించారు వాటి పనితీరు మెరుగుపరచుకోవడానికి ఆయా అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తగు సూచనలు చేశారు.ముఖ్యంగా మధిర మున్సిపాలిటీలో ఉన్న సమస్యల పట్ల విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మధిర మున్సిపాలిటీ పై ఎక్కువగా దృష్టి పెట్టారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధిర మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని పాలకవర్గానికి కమిషనర్‌కు తగు సూచనలు చేశారు. పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని అంతేకాకుండా మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. మధిర పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రతి ఒక్కరూ మల్లు భట్టి విక్రమార్కకు సూచించారు. దీనికి స్పందించిన డిప్యూటీ సీఎం 128 కోట్ల రూ. నిధులను డ్రైనేజీ నిర్మాణం కోసం విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జీవో జారీ చేశారు. దీనితో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. మధిరను రాష్ట్రంలోని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతాన న్నారు. మధిరలో ఉన్న వివిధ వర్గాల సలహా తీసుకొని మధిరను అన్ని విధాలుగా నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీఆధ్వర్యంలో గోవింద నామాలు భజన కార్యక్రమం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** విశ్వహిందూ పరిషత్ ఖమ్మం శాఖ అయోధ్య రాముని కృపతో ఒక సంకల్పం తీసుకుంది . మొన్న హనుమజ్జయంతి నుంచి వచ్చే సంవత్సరం హనుమాన్ జయంతి వరకు ఒక సంవత్సర కాలంలో మన జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో హనుమాన్ చాలీసా, గోవింద నామాల పారాయణం జరగాలని సంకల్పం పెట్టుకుంది. ఆ సంకల్ప సందర్భంగా మొట్ట మొదటిసారిగా ఈరోజు ఎన్ఎస్పి రామా లయమ్ లో ఈ కార్యక్రమం ప్రారంభం చేసింది . ఎన్.ఎస్.పి రామాలయానికి దాదాపుగా 250 మంది భక్తుల తోటి హనుమాన్ చాలీసా గోవింద నామాల పారాయణం దిగ్విజయంగా జరిగింది. ఈ సంకల్పం గురించి ప్రతి ఇంటిలో ఇదేవిధంగా చాలీసా గోవింద నామాల పారాయణం జరుపుటకు అందరికీ అర్థమయ్యే టట్టుగా చెప్పడం జరిగింది. చాలామంది భక్తులు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమం బాగుందని, ప్రతి ఇంటిలో జరుపుటకు ముందుకు వచ్చారు హిందూ బంధువులందరికీ మా విన్నపం ఏమనగా ప్రతి ఇంటిలో ఈ పారాయణం జరగాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా, మండల సభ్యులు, తిరుమల తిరుపతి సేవా బృందాలు , భక్త బృందాలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రద్దుచేయాలి: పిడిఎస్‌యూ




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఆదివారం పిడిఎస్యు సమావేశం ఖమ్మం లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆఫీసులో జరిగింది.

ఈ సమావేశంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ జూన్ 4 మంగళవారం విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయి. 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎన్.టి.ఎ)ప్రకటించింది. దీనిలో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్ కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం. అదేవిధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718,719 మార్కులు సాధించారు. నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్క్ లు వచ్చి ఉండాలి. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719,718 మార్కులు సాధించారని ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలల్లో వెల్లడవుతుంది. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఎ డొల్లతనాన్ని తెలియజేస్తుంది. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కలిపామని అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించింది. కానీ దేని ఆధారంగా, ఏ మెథడ్స్ ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు. దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారు, పాట్నా ,గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు,తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. ఇది భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ గా మారింది. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయి. గత సంవత్సరం సి.యు.ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైనది కాదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ పరీక్షలను సెంట్రలైజేషన్ చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ( ఎన్.టి.ఎ)ను తీసుకొచ్చింది. ఇది నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగం. దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే. దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో నూతనంగా ఎన్నికైన బిజెపి ఎం.పి, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రామకృష్ణ ఉదయ్ విష్ణ భాను పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో నిలిచిన సిగ్నల్...



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామరతోగు పంచాయతీలో బిఎస్ఎన్ఎల్ టవర్ కు100 మీటర్ల దూరంలోనే మామిడి చెట్టుపై పిడుగు పడి సిగ్నల్ నిలిచిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. గత పది రోజుల క్రితం విపరీతమైన ఉరుములు మెరుపులు పిడుగులతో కుండపోత వర్షం కురుస్తూ మామిడి చెట్టుపై పిడుగు పడిందని ఆ పిడుగుపాటుకు ఒక పశువు మృతి చెందిందని,దానితో సిగ్నల్ నిలిచిపోయిందని పలుమార్లు ఈ విషయాన్ని ఆ శాఖకు చెందిన ఆఫీసర్లకు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు..అసలే మారుమూల ప్రాంతం దట్టమైన అడవిల మధ్య ఊరు ఉంది. ఓన్లీ బిఎస్ఎన్ఎల్ టవర్ మాత్రమే ఉంది.ఉన్న ఒక్క సిగ్నల్ పోవడంతో ఆ గ్రామ ప్రజలు ఏదన్న ప్రమాదం జరిగితే 108కు, లేదా పోలీసులకు సమాచారం ఇవ్వడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

# 12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు... క్షేత్ర పర్యటనలు...

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : నీళ్లు, నియామకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్ కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్ కు సాగునీటిని మళ్లించేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఎన్నికల కోడ్ కు ముందే 75 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనుల పైన సమీక్ష నిర్వహించనున్నారు. ఖమ్మంలో సమీక్ష చేపట్టిన మరుసటిరోజే ఈనెల 13న సాగునీటి ప్రాజెక్టుల పనులు, వాటి ప్రగతిని తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సంయుక్తంగా క్షేత్ర పర్యటన చేపట్టనున్నట్టు తెలిసింది. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిసింది. ఇదే సందర్భంలో విద్యాశాఖ పరిధిలోని మన ఊరు- మనబడి, సంక్షేమ శాఖలోని వివిధ పథకాల అమలు తీరును సైతం పరిశీలించనున్నట్టు సమాచారం.

## లక్ష్మీబాయికి ఎంపీ వద్దిరాజు ఘన నివాళి





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ ధర్మపత్ని, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వినయ్ కుమార్ మాతృమూర్తి లక్ష్మీబాయికి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన స్వర్గీయ లక్ష్మీబాయి దశదిన కర్మకాండ సికింద్రాబాద్ రాజరాజేశ్వరీ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మున్నూరుకాపు ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,రౌతు కనకయ్య,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆది విష్ణుమూర్తి, ఆకుల రజిత్,సామల వేణు,డాక్టర్ వెంకట్, గోపాల బాల్ రాజు,మాలి కరుణాకర్ తదితరులతో కలిసి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీ రవిచంద్ర,మున్నూరుకాపు ప్రముఖులు లక్ష్మీబాయి కుమారుడు వినయ్, కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో కలెక్టర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మధిర మరియు ఎర్రుపాలెం మండలాల ధార్మిక సభ ఎర్రుపాలెం మండలంలోని సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాల ప్రాంగణము నందు ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. ఈ సమావేశంలో హజ్రత్ ఇబ్రాహీం అలైహిస లాం జీవిత చరిత్ర మరియు ఇస్లామిక్ విద్య యొక్క ప్రాముఖ్యత అవసరం అంశంపై ఉర్దూ ప్రసంగీకులుగా హజరత్ మౌలానా మొహమ్మద్ అర్షద్ అలీ సాహెబ్ ఖాస్మి తెలుగు ప్రసంగికులుగా హజరత్ మౌలానా మక్బూల్ అహ్మద్ సాహెబ్ నద్వి ప్రసంగించినారు. మధిర మరియు ఎర్రుపాలెం మండలాల నుండి ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ ధార్మిక సభలో సెంట్రల్ కమిటీ నుండి అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ సాబ్, మధిర మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్, ట్రెజరర్ జనాబ్ షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, గౌరవ సలహాదారులు జనాబ్ షేక్ నాగుల్ మీరా, మధిర మండలం నుండి మధిర మండల ముస్లింఐక్య సంఘం అధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ సైదులు, ఎర్రుపాలెం మండలం నుండి ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షులు షేక్ బాసిత్ అలీ, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ రఫీ, గౌరవ సలహాదా రులు జనాబ్ షేక్ పెద్ద మహబూబ్, జనాబ్ షేక్ సైదులు ముస్లిం ఐక్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :ఆదివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 8875 మందికి గాను 21 పరీక్ష కేంద్రాల్లో 6649 మంది పరీక్షకు హాజరైనారు. 2222 మంది అభ్యర్థులు గైహాజరైనరని హాజరు శాతం 74.95శాతంగా నమోదు అయినదని కలెక్టర్ తెలిపారు.

## కుట్టు మిషన్లు పంపిణీ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : 35 డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మోతీ నగర్‌లో మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ల దాత సాయి గణేష్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ కేశ నరసింహారావు జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సానిక డివిజన్ నాయకులు సిద్దెల రాజు తమ్మినేని రంగారావు ఎస్కే అమీనా, వెల్లంపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండలం కేంద్రంలో భవిష్యత్తులో వోల్టేజ్ సమస్య ఉండదు: గార్ల విద్యుత్ ఏఈ మహేంద్రబాబు



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: గార్ల పట్టణంలో ఇక ముందువోల్టేజ్ సమస్య తలెత్తకుండ నాలుగు 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నట్లు గార్ల మండల విద్యుత్ శాఖ ఏఈ మహేంద్రబాబు అన్నారు. పట్టణంలో లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతున్నదని దానితో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన గార్ల విద్యుత్ ఏఈ మహేంద్ర బాబు ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ ను తన సిబ్బందితో కలసి ఏర్పాటు చేశారు. దానితోపాటు శివాలయం, వాటర్ ట్యాంక్ బజార్,అంబేద్కర్ కాలనీలలో మిగిలిన వాటిని అమర్చినట్లు ఏఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ సాంబమూర్తి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సహాయ సిబ్బంది సిరిపంగి నరేష్, రవి, జె. నరేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు

- **అర్హులైన వారికే పెన్షన్**
- **అక్రమ పద్ధతిలో పొందిన వాటిని రద్దు చేస్తాం**
- **తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం, రమణ తండా, బీసరాజుపల్లి, వెదుళ్ళచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్ సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రమాణ స్వీకారం.. బిజెపి శ్రేణుల ఉత్సవాలు..



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం బిజెపి పార్టీ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటేలా ఉత్సవాలు చేశారు. ఢిల్లీలో మూడోసారి మోదీ ప్రధానమంత్రి కావడం ఆదివారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేయడంతో బిజెపి నాయకులు టపాసులు పేలుస్తూ ఉత్సాహవంతంగా గడిపారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు సోలం సతీష్ మాట్లాడుతూ... ప్రజలు మూడోసారి ప్రధానిగా మోదీని గెలిపించుకోవడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. ప్రధానమంత్రి మోడీ నిరంతరం దేశ రాష్ట్రాల మంచి కోసం పనిచేస్తూ, కేంద్రం నుంచి అనేక సంక్షేమ పథకాలు అందించడంతో,ఆ పథకాల ద్వారా అభివృద్ధి చెందిన ప్రతి ఒక్కరు మోడీ గెలుపుకు సహకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇర్ప ప్రకాష్, హరి, రాధాకృష్ణ, అశోక్, రవీందర్, టీడీపీ మండల అధ్యక్షుడు తొలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, నర్సింహులు, యకయ్య, కనకయ్య,జనసేన నాయకులు గడ్డం సాయి, రాంబాబు,ప్రవీణ్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాములకు మాస కళ్యాణం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పర్ణశాల దేవాలయంలో ఆదివారం పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాములకు మాస కళ్యాణం జరిపారు ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవ, తిరువారాధన, బాల భోగ నివేదన, మూలమూర్తులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు, అనంతరం 10 గంటల 30 నిమిషాలకు,మాస కల్యాణం జరిపారు కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారి యొక్క క్రతువు, విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం యువక్ర ధారణ కంకణ ధారణ యజ్ఞోపవీత ధారణ, స్వామి వారి అమ్మవారి యొక్క ప్రవరలు, మహా సంకల్పం మంగళాష్టకాలు, మధుపర్కములు,చూర్ణిక, జీలకర బెల్లం సమర్పణ, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, ఆశీర్వచనం మంత్రపుష్పం మంగళహారతి స్వామి వారికి సమర్పించారు, ఈ మాస కళ్యాణం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అర్ సందర్భంగా భక్తులకు విశేష ప్రసాదం వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జ్, అనిల్ కుమార్ , ఆలయ అర్చకులు, శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, సీతారామానురాచార్యులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# నేడే గిరిజన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- **జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్**

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నేడు ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం కార్మిక భవన్‌లో జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ తెలిపారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు సంఘ నిర్మాణం తో పాటు గిరిజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల కొరకు సమావేశంలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు, ఆహ్వానితులు అందరూ 10.06.2024న ఉదయం 10 గంటలకల్లా హాజరుకావాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీ రాం నాయక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలోతెలిపారు.

# ప్రజలకి ఉచిత వైద్య సేవలు అందించడం దైవ కార్యక్రమంగా భావిస్తున్నాం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం దైవ కార్యక్రమంగా భావిస్తున్నామని పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సహాయం అందించడం ఎంతో తృప్తినిస్తుందని భద్రాచలం సంఘ సేవకులు లయన్. గా దే మాధవ రెడ్డి ప్రముఖ సూర్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవన్ రెడ్డి(ఎండి) డాక్టర్ గీతా పావని(ఎండి)లు తెలిపారు భద్రాచలం సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం లక్ష్మీనగరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఎంపీపీ రేసు లక్ష్మి భద్రాచలం పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు జడ్పిటిసి ఎంపీపీ గార్లు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉచితంగా క్యాంప్ ఏర్పాటు చెయ్యడం సంతోషకరమని మునుముందు మరెన్నో ఈ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు భద్రాచలం సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పవన్ రెడ్డి ఎండి జనరల్ మెడిసిన్ షుగర్ వ్యాధి నిపుణులు ఏజెన్సీ ప్రాంతంలో సేవలందిస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొట్టమొదటిగా డాక్టర్ గీత పావని నెఫ్రాలజిస్ట్ కిడ్నీ వ్యాధి నిపుణులు మరియు ఎండి పీడియాట్రిక్‌గా సేవలం దిస్తున్నారని గతంలో కిడ్నీకి సంబంధించిన సమస్య వస్తే ఖమ్మం హైదరాబాద్ నగరాలకు వెళ్ల వలసి వచ్చేదని ఇప్పుడు భద్రాచలంలో ఆ వైద్యం అందుబాటులో ఉండడం నియోజవర్గ ప్రజలకి వైద్యం అందుబాటులో ఎప్పుడు ఉంటుందని తెలిపారు డాక్టర్స్ పవన్‌రెడ్డి ఎండి జనరల్ షుగర్ వ్యాధి నిపుణులుడాక్టర్ గీతా పావని ఎండి.లు మాట్లాడుతూ భవిష్యత్తులో భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా మరెన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి హాజరైన సుమారుగా 215 మందికి ఉచిత వైద్య సేవలు అందించి వారందరికీ ఉచిత మందులని అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గాదె మాధవరెడ్డి .జయచంద్రా రెడ్డి వెంకటరమణారెడ్డి అన్నె సత్యాలు .లంక అబ్బులు,కనుబుద్ది దేవా గారు.గుడ్ల రాంబాబు కణితి రాముడు,,తెల్లం హరికృష్ణ ప్రసాద్ ఖాదర్ బాబా ట్రావెల్స్ జక్కం ప్రసాద్ ఎస్ ఆర్ ఎల్ ట్రావెల్స్ సుమేర్ మోతుకూరి శ్రీకాంత్, దామెర్ల శ్రీను, సూర్య హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.